ఇంటర్‌నెట్‌లో 'ఇంద్రప్రభ'
www.indraprabha.com
వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చు. ఆన్‌లైన్ ద్వారా ప్రకటనలను ఇచ్చేందుకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
73864 93385
email :indraprabhaknr@gmail.com

నవతరం తెలుగు దినపత్రిక
# ఇంద్రప్రభ
నిజం మా ఆయుధం

## విలేకరులు కావలెను

ఇంద్రప్రభ దినపత్రిక తెలుగు రాష్ట్రాలల్లో, జిల్లాల్లో, మండలాల వారిగా, విలేకరులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు, తెలుగు భాషా పరిజ్ఞానం కల్గి ఉండి, సామాజిక పరిసర ప్రాంతాలపై అవగాహన కల్గి ఉండి వాక్‌చాతుర్యం గల అభ్యర్థులకు విలేకరులుగా పనిచేయుటకు అవకాశం కల్పిస్తున్నాం

ఎడిటర్: బోనాల తిరుమల్ 73864 93385

: Published at karimnagar, Circulated in: Telangana
శుక్రవారం 17-07-2026 సంపుటి : 16, సంచిక :31 పేజీలు. 8, వెల రూ. 3

# విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## ఆగస్టు 15లోగా ఎడ్యుకేషన్ కిట్లు పంపిణీ: సీఎం రేవంత్

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సరికొత్త సంక్షేమ పథకాన్ని ప్రకటించారు. రాబోయే ఆగస్టు 15వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 27.50 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 9 రకాల అవసరమైన వస్తువులతో కూడిన 'తెలంగాణ ఎడ్యుకేషన్ కిట్లను' ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.1,000 కోట్లకు పైగా బడ్జెట్‌ను ఖర్చు చేయనుంది. వనపర్తి జిల్లా కొత్తకోటలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించిన సీఎం, ఈ కిట్ల నాణ్యతపై విద్యార్థులు నేరుగా విద్యాశాఖకు వాట్సాప్ ద్వారా తమ అభిప్రాయాలను/ఫిర్యాదులను పంపే వెసులుబాటు కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే తమ ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. "రేపటి తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల విద్యార్థులే కీలక భాగస్వాములు కావాలి. పలుగు, పార పట్టిన చేతులే రేపు కలాలు పట్టి రాష్ట్ర భవిష్యత్తును మార్చాలి" అని పిలుపునిచ్చారు. 16 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను తమ ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. ఈ సంస్కరణల వల్లే కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ రాష్ట్రం 36వ స్థానం నుండి ఏకంగా 18వ స్థానానికి మెరుగుపడిందని, త్వరలోనే టాప్-2 స్థానాల్లో నిలవడమే తమ టార్గెట్ అని చెప్పారు.ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) యుగంలో అంతర్జాతీయ అవకాశాలను సొంతం చేసుకునేలా ప్రభుత్వ విద్యార్థులకు జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే ప్రపంచస్థాయి విద్యా విధానాలపై అధ్యయనం చేసేందుకు ఇప్పటికే 50 మంది సర్కారు ఉపాధ్యాయులను విదేశాలకు పంపించామని, వచ్చే



ఏడాది మరో 150 మంది టీచర్లను పంపుతామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఒక్కో విద్యార్థి చదువు కోసం ఏటా రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తోందని, చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## మహిళా నాయకత్వానికి మరొక గుర్తింపు.

### రాష్ట్రస్థాయి శిక్షణకు చింతగూడ సర్పంచ్ సుతారి సుమలత.




జన్నారం, జూలై 16 (ఇంద్రప్రభ): హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న గ్రామసభ నిర్వహణ, సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ యాక్ట్) అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా నుంచి ఇద్దరు మహిళా సర్పంచ్‌లను ఎంపిక చేశారు. వారిలో జన్నారం మండలంలోని చింతాగూడ గ్రామ సర్పంచ్ సుతారి సుమలత ఒకరు.ఈ సందర్భంగా సుతారి సుమలత గురువారం హైదరాబాద్‌కు వెళ్లి శిక్షణలో పాల్గొన్నారు. గ్రామపంచాయతీల సమర్థవంతమైన నిర్వహణ, గ్రామసభల నిర్వహణ విధానం, పారదర్శక పాలన, ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా అందే ప్రయోజనాలు, స్థానిక సంస్థల బాధ్యతలు, ప్రజాపాలనలో జవాబుదారీతనం వంటి కీలక అంశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ శిక్షణ ద్వారా గ్రామపంచాయతీల పాలనలో నాణ్యత పెరగడంతో పాటు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసే నైపుణ్యాలు ప్రజాప్రతినిధులకు అందుతాయని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు మరియు ఎంపీడీవో ఉమర్ షరీఫ్ తెలిపారు.గ్రామస్థాయిలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ తరహా రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ శిక్షణలో పొందిన అనుభవం, అవగాహనను గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ సుతారి సుమలత తెలిపారు.

## తెలంగాణలో బోనాల జాతర ప్రారంభం



ఆదిలాబాద్ జిల్లా ఇంద్రప్రభ ప్రతినిధి :తెలంగాణలో బోనాల జాతర ప్రారంభం అయినది. తెలంగాణలో ఆషాఢ మాసం బోనాల జాతర జులై 16వ తేదీ నుంచి అత్యంత వైభవంగా ప్రారంభంతో, చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ మహంకాళి ఆలయంలో జరిగే తొలిపూజతో ఈ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగామొదలవుతాయి. ప్రభుత్వం తరపున మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఉదయం లంగర్‌హౌస్‌లో ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు. అనంతరం, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో తొట్టెలను గోల్కొండ కోటలోని అమ్మవారి ఆలయానికి సమర్పిస్తారు.

## భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి :

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు :

మంచిర్యాల జూలై 15, సత్యం స్టాఫ్ రిపోర్టర్ ( ఇంద్రప్రభ న్యూస్) : ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలంలోని మద్దికల్ గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మద్దికల్ గ్రామంలో మొత్తం 853 సర్వే నంబర్లలో 4 వేల 810 ఎకరాల విస్తీర్ణం గల భూమి ఉందని, ముగ్గురు లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఒక సర్వేయర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతుల సమక్షంలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రీ-సర్వే పనులకు రైతులు సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం ఉండదని, స్పష్టమైన వివరాలతో నక్షా రూపొందించడం జరుగుతుందని తెలిపారు.మండలంలోని ఆరెపల్లి గ్రామం, భీమారం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పనులను వేగవంతం చేసి ఎటువంటి ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులోగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం మండలంలోని అంకుశాపూర్ గ్రామంలోని సమతా అగ్రో ఇండస్ట్రీస్‌ను తహసీల్దార్‌తో కలిసి పరిశీలించి మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వానికి అందించాల్సిన సి.ఎం.ఆర్. బియ్యాన్ని నిర్దేశిత గడువులోగా సరఫరా చేయాలని రైస్ మిల్లు నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఐదు కొత్త కోర్సులకు యూజీసీ అనుమతి.

**. ఎడ్యుకేషన్**

**. ఎడ్యుకేషన్ (స్కూల్ అడ్మినిస్ట్రేషన్)**

**మాస్టర్ ఆఫ్ సోషియల్ వర్క్**

**. (జియోగ్రఫీ)**

**(స్పెషల్ ఎడ్యుకేషన్) -- (అనుమతి పునరుద్ధరణ)**



ఆదిలాబాద్ జిల్లా ఇంద్రప్రభ ప్రతినిధి : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (దీ=ూూఖ)కి కొత్తగా ఐదు కోర్సులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఆమోదం తెలిపిందని విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. ఈ ఐదు కోర్సులకు ప్రొఫెషనల్ మరియు అకాడమిక్ రంగాల్లో ఎక్కువ డిమాండ్ ఉందని వివరించారు. . కొత్తగా యూజీసీ ఆమోదం తెలిపిన కోర్సుల్లో...: వీ. ూ. ఎడ్యుకేషన్; వీ. ూ. ఎడ్యుకేషన్ (స్కూల్ అడ్మినిస్ట్రేషన్); మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (మీూఔ); వీ. ూఒ. (జాగ్రఫీ); దీ. జు. (స్పెషల్ ఎడ్యుకేషన్) -- (అనుమతి పునరుద్ధరణ) ఉన్నాయని ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడించారు. యూజీసీ ఎక్స్‌పెర్ట్ కమిటీ జూన్‌లో వర్చువల్ గా తనిఖీ చేశారని, యూనివర్సిటీ లో ఉన్న మౌళిక వనరులను, అధ్యాపక సిబ్బంది, ఇతర అన్ని అంశాలను పరిశీలించారని ఆ తర్వాత పైన పేర్కొన్న ప్రోగ్రామ్స్‌ను ఆమోదించారని వెల్లడించారు. ఈ కొత్త కోర్సులకు అనుమతి రావడంలో తెలంగాణ ప్రభుత్వ తోడ్పాటు ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగిత రాణా, ఐఏఎస్, రాష్ట్రంలోని టీచర్లకు ఓపెన్ మరియు డిస్టెన్స్ లర్నింగ్ ద్వారా ప్రత్యేక ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అందించాలనే ఉద్దేశ్యం తో కోర్సులను రూపొందించగా యూజీసీ వాటికి ఆమోదం తెలిపిందని వివరించారు. రాష్ట్రంలో టీచర్ల సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేక విద్యా ప్రోగ్రామ్స్ అందించాలని డా. యోగిత రాణా, ఐఏఎస్ సూచించారని పేర్కొన్నారు. పై కోర్సులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆమోదం పొందిన నేపథ్యంలో విద్యా శాఖ కార్యదర్శి డా. యోగిత రాణా, ఐఏఎస్ కు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కు ప్రొ. ఘంటా చక్రపాణి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్.ఎ. (ఎడ్యుకేషన్), ఎమ్.ఎ. (స్కూల్ అడ్మినిస్ట్రేషన్), మరియు బి. ఇ.డి. (సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయుల కోసం) రాష్ట్రంలో విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తమ అర్హతలను మెరుగుపరచుకోవడానికి, న్యాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి, స్కూల్ అడ్మినిస్ట్రేషన్లో శిక్షణ పొందడానికి విధి నిర్వహణలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయుక్తంగా ఉంటాయని ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడించారు. సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు శిక్షణను అందించే విషయమై త్వరలోనే తెలంగాణ విద్యా శాఖతో అవగాహనా ఒప్పందం చేసుకోనున్నట్లు వెల్లడించారు. మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (మీూఔ) మరియు జ్యోగ్రఫీలో వీ.ూఒ. ప్రోగ్రామ్స్ అత్యంత డిమాండ్ ఉన్న పీజీ కోర్సులు అని తెలిపారు. యూజీసీ కొత్తగా ఆమోదం తెలిపిన ఈ కోర్సుల కోసం కనీస అర్హత, అడ్మిషన్ విధానం, ఫీజుల వివరాలు, కోర్సు వ్యవధి, స్టడీ సెంటర్లు వివరాలతో విశ్వవిద్యాలయం త్వరలో అడ్మిషన్ నోటిఫికేషన్ జారీ చేస్తుందని వివరించారు. తాజా సమాచారం కోసం విద్యార్థులు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ ను సందర్శించాలని, లేదా హెల్ప్ డెస్క్ 040 -- 23680 333 / 555 లో సంప్రదించాలని సూచించారు.

# జనం మధ్యకు జగన్నాథుడు



ప్రతి ఏటా ఆషాడ మాసంలో వచ్చే జగన్నాథ రథయాత్ర విశేషాలు ఎంతో మహిమాన్వితమైనవి. పూరీ క్షేత్రంలో ప్రారంభమయ్యే ఈ పవిత్ర యాత్రలో స్వామివారు తన సోదర సోదరీమణులైన బలభద్రుడు, సుభద్రాదేవితో కలిసి భక్తులకు దర్శనమిస్తారు. జగన్నాథుడి రథం పేరు నందిఘోష, బలభద్రుడిది తాళధ్వజ, సుభద్రాదేవిది దర్పదళన. సుమారు 45 అడుగుల ఎత్తులో ఉండే ఈ రథాలను ఏటా వేప, సాల్ వంటి ప్రత్యేక కలపతో కొత్తగా నిర్మిస్తారు. ఈ రథోత్సవానికి ముందు పూరీ గజపతి మహారాజు బంగారు చీపురుతో రథాన్ని శుభ్రం చేస్తారు. దీన్ని చేరా పహేరా ఆచారం అని పిలుస్తారు. దీని ద్వారా భగవంతుడి ముందు అందరూ సమానమేననే గొప్ప సందేశాన్ని లోకానికి చాటి చెబుతారు. తొమ్మిది రోజుల పాటు గుండిచా మందిరంలో బస చేసిన స్వామివారు, అనారోగ్యం నుంచి కోలుకున్నాక తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ఈ తిరుగు ప్రయాణాన్ని బహుడా యాత్ర అని పిలుస్తారు. సాధారణంగా భక్తులు దైవం వద్దకు వెళ్తారు, కానీ ఈ యాత్రలో భగవంతుడే స్వయంగా వీధుల్లోకి వచ్చి తన భక్తులను పలకరిస్తాడు.జగన్నాథ రథయాత్ర మన జీవితానికి ఎన్నో తాత్విక పాఠాలను నేర్పిస్తుంది. రథాన్ని భక్తులందరూ కలిసి లాగడం ద్వారా కుల, మత, వర్గ విభేదాలు లేని సమాజం కోసం మనం ప్రయత్నించాలని అర్థమవుతుంది. ఎవరి మనసులో అయితే భగవంతుడిపై స్వచ్ఛమైన భక్తి, ప్రేమ ఉంటాయో వారి చెంతకే దైవం వస్తాడని ఈ యాత్ర నిరూపిస్తుంది. జగన్నాథుని రథం ఎప్పుడూ ముందుకే కదులుతుంది. మన జీవితంలో కూడా కష్టాలు ఎదురైనా భయపడకుండా, ప్రేమతో, మానవత్వంతో ముందుకు సాగాలని ఈ రథం సూచిస్తుంది. మనిషి శరీరమే ఒక రథం, ఇంద్రియాలు గుర్రాలు, మనస్సును పగ్గాలతో నియంత్రిస్తూ ధర్మ మార్గంలో ప్రయాణించడమే నిజమైన జీవితం. భగవంతుడిపై నమ్మకంతో చేసే ఏ పనైనా అద్భుతాలను సృష్టిస్తుంది. ఈ యాత్ర కేవలం ఒక ఊరేగింపు మాత్రమే కాదు, అది మనలోని అజ్ఞానాన్ని తొలగించే ఒక ఆధ్యాత్మిక ప్రయాణం. ప్రతి ఒక్కరూ ఈ యాత్ర ద్వారా భక్తి భావాన్ని, సేవా గుణాన్ని అలవరచుకోవాలి. జీవితంలో ఆశావహ దృక్పథంతో ముందుకు నడిస్తేనే విజయం లభిస్తుందని ఈ రథోత్సవం మనకు గుర్తు చేస్తుంది.జగన్నాథుని రథయాత్ర సేవే పరమావధి అని మనకు తెలియజేస్తుంది. స్వార్థాన్ని వీడి పదిమందికి సాయం చేయడమే భగవంతుడికి మనం ఇచ్చే నిజమైన కానుక. పూరీ జగన్నాథుని రథ చక్రాల శబ్దం భక్తుల మనసులోని పాపాలను పారద్రోలి, మనశ్శాంతిని ప్రసాదిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ రథం లాగడంలో పాల్గొనే ప్రతి భక్తుడు తాను దైవానికి దగ్గరవుతున్నానని అనుభూతి చెందుతారు. ప్రపంచంలో ధర్మం నిలబడాలంటే ప్రేమతో కూడిన జీవనం ఉండాలి. జగన్నాథుడి రథయాత్ర ప్రపంచమంతటా ఉన్న భక్తులను ఒకే తాటిపైకి తెస్తుంది. ఎటువంటి భేదభావాలు లేకుండా స్వామివారిని దర్శించుకోవడం ఒక అపురూపమైన అనుభవం. ఈ యాత్ర మనకు క్రమశిక్షణ, సమయ పాలన, భక్తి వంటి గొప్ప విలువలను నేర్పుతుంది. రథయాత్ర సమయం లో చేసే ప్రతి అడుగు, ప్రతి ప్రార్థన మనల్ని ఉన్నతమైన స్థితికి తీసుకెళ్తుంది. అందరూ కలిసిమెలిసి ఉంటూ, సేవా భావంతో జీవించడం నేర్చుకోవాలి. మన జీవిత రథాన్ని సరైన దిశలో నడుపుతూ, అందరితో ప్రేమగా ఉంటే భగవంతుడి ఆశీస్సులు నిరంతరం మనకు లభిస్తాయి. ఇదే జగన్నాథ రథయాత్ర అందించే అసలైన ఆధ్యాత్మిక సందేశం.

